క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక


ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌తో నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: చౌటకుర్ మండలంలోని వెండికోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నోళ్ల ధర్మారెడ్డితో పాటు ఆయన కుమారులు చిన్నోళ్ల విజయకుమార్‌రెడ్డి శుక్రవారం అందోల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ చౌటకుర్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, ఉపాధ్యక్షులు పెద్దోళ్ల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు దర్శన్‌రెడ్డి, బసంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లిలో సంతాన సాఫల్య వైద్య శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నారాయణఖేడ్: మండలంలోని తుర్కపల్లి గ్రామంలో సర్పంచ్ స్రవంతి పరమేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఓ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి స్త్రీవైద్య నిపుణురాలు డాక్టర్ పీవీ రమణశ్రీ సంతానం కలగని 35మంది దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్న వారికి అవసరమైన మందులు అందించడంతో పాటు సంతాన సాఫల్యానికి సంబంధించి అవసరమైన సూచనలు, సలహాలను ఇచ్చారు. గ్రామంలో శిబిరం ద్వారా ఉచితంగా సేవలు అందించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి


మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

నారాయణఖేడ్: ప్రతిఒక్కరూ అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ అన్నారు. నారాయణఖేడ్ అంబేడ్కర్ భవన్ ఆవరణలో శుక్రవారం సంఘం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అంబేడ్కర్ చూపిన బాట ప్రతిఒక్కరికి అనుసరణీయమని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మండలాల్లో పర్యటించి సంఘం కమిటీలను ఏర్పాటు చేయాలని డివిజన్ బాధ్యులకు సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, నాయకులు రవికుమార్, అలిగే జీవన్‌కుమార్ పాల్గొన్నారు.

న్యూట్రిషన్ ఫుడ్ కిట్ అందజేత

జోగిపేట(అందోల్): జోగిపేట పట్టణానికి చెందిన టీబీ వ్యాధిగ్రస్తుడు నర్సింలుకు జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక డియస్ రెడ్డి ఆస్పత్రి ఆవరణలో శుక్రవారం లయన్స్ క్లబ్ డయాబెటిస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ డాక్టర్ అనంతరెడ్డి చేతుల మీదుగా న్యూట్రిషన్ ఫుడ్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా టీబీ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆకుల రాంబాబు, సభ్యులు గడ్డమీది సంతోష్ పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

నారాయణఖేడ్: నిజాంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన అర్నార్డ్ బాలవికాస కేంద్రంలో ఈ నెల 3న శనివారం ఉచిత వైద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ జగదీశ్వరాచారి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, తానా ఫౌండేషన్ సహకారంతో సర్వోదయ గ్రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించనుండగా ఆదాయపు పన్ను రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుధాకర్‌నాయక్ పాల్గొంటారని తెలిపారు.

పుస్తక ఆవిష్కరణ

మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలం దోపూర్ గ్రామానికి చెందిన కుమారస్వామి ఆదిలాబాద్‌లోని గిరిరాజ డిగ్రీ కళాశాల చరిత్ర ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈయన ద ఆర్కిటెక్ అండ్ టూరిస్ట్ ఇన్ అండ్ ఆదిలాబాద్ జిల్లా పేరుమీదుగా రాసిన పుస్తకాన్ని గిరిరాజ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ అధ్యాపక బృందంతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. మారుమూల ప్రాంతానికి చెందిన కుమారస్వామి పుస్తకాన్ని రచించడంపై మనూరు మండల ప్రజలు, మేధావులు ఆయనను అభినందించారు.

అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శం

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం


పటాన్‌చెరు: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి


రామచంద్రాపురం: జాతీయజెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


అందోల్: క్యాంపు కార్యాలయంలో..


నారాయణఖేడ్‌లో..


జహీరాబాద్‌లో..


సంగారెడ్డి మున్సిపాలిటీలో..


పటాన్‌చెరు టౌన్‌లో..


న్యాల్‌కల్‌లో..


సదాశివపేటలో..


ఝరాసంగంలో..


నారాయణఖేడ్‌లో..


జిన్నారంలో..

పటాన్‌చెరు: నియోజవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జీహెచ్‌ఎంసీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపానికి, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణను నేడు బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడంలో సీఎం కేసీఆర్ కృషి మరువలేనిదని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజావెంకటరెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో...

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో కలిసి జాతీయజెండాను ఆవిష్కరించారు.

క్రైస్తవుల సంక్షేమానికి కృషి

క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని నాగార్జున కాలనీలో నూతనంగా నిర్మించనున్న న్యూ లైఫ్ చర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

పటాన్‌చెరు టౌన్: 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ నెరవేర్చిందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీశైలం, శ్రీకాంత్‌రెడ్డి, పటాన్‌చెరు మండల అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, కృష్ణ, నర్సింగ్ రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రాభివృద్ధి

జోగిపేట (అందోల్): సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తోందని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం క్యాంపు కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సీఎం కేసీఆర్ ముందు వరుసలో ఉన్నారని కొనియాడారు. అదేవిధంగా జోగిపేట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీపీ బాలయ్య, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్‌చైర్మన్ డేవిడ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జహీరాబాద్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాణిక్‌రావు జాతీయ పతాకం ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయజెండాలను ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

రామచంద్రాపురం (పటాన్ చెరు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్పొరేటర్లు సింధు ఆదర్శరెడ్డి, పుష్పనగేష్ పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

నారాయణఖేడ్: అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఖేడ్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లల్లో బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధించిందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కార్యాలయంలో డీఎల్‌పీఓ సతీష్‌రెడ్డి, ఎంపీడీఓ రాములు, వైస్ ఎంపీపీ రమేశ్‌లు జెండావిష్కరణ చేశారు. బొల్లారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్‌లు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొన్నారు. జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు జెండావిష్కరణలు చేశారు.

విద్యార్థులకు మంత్రి అభినందన


అవార్డు అందుకుంటున్న విద్యార్థులు

జహీరాబాద్ టౌన్: జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సభలో జహీరాబాద్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జహీరాబాద్ పట్టణంలోని నారాయణ హైస్కూల్ విద్యార్థుల ప్రదర్శన చూసి హోం మంత్రి మహమూద్ అలీ అభినందించి అవార్డు అందచేశారు. కార్యక్రమంలో కలెక్టర్ శరత్, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, భూపాల్‌రెడ్డి, క్రాంతికిరణ్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం పాల్గొన్నారు.

కూలిబంధు పథకాన్ని ప్రవేశపెట్టాలి

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు కూలి బంధు పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సిములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నందికంది, గొల్లగూడెం,వెల్టూర్ గ్రామాల్లో శుక్రవారం పర్యటించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని, పేదలకు ఉపాధి హామీ పనిని దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టి.ఏసోబు, నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి బడిబాట ప్రారంభం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో శనివారం నుంచి బడిబాట కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల విద్యాధికారి బస్వరాజ్ ప్రకటనలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో 71 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని, సెవెంత్ డే, గీతాసింధు, లక్ష్మీసాయి మధునగర్, ఆక్స్‌ఫర్డ్, విజ్ఞానజ్యోతి, పాఠశాలల రిజిస్ట్రేషన్ పిరియడ్ పూర్తయిందన్నారు. రిన్యూవల్ పర్మిషన్ తీసుకున్న తరువాతనే ఆయా పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తొందరపడి ఆయా పాఠశాలల్లో చేర్పించరాదని సూచించారు. లైసియం, సంఘమిత్ర పాఠశాలలకు మాత్రమే సీబీఎస్‌ఈ సెలబస్ నడుపుటకు అనుమతులు ఉన్నాయని తెలిపారు. పాఠశాల ఆవరణలో స్టేషనరీ, డ్రెసెస్, షూలను అమ్మరాదని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫిట్‌నెస్ ఉన్న బస్సులను మాత్రమే నడపాలని పాఠశాల యాజమాన్యాలను సూచించారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు అన్నారు. మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, డాక్టర్‌ఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కలలు గన్న కొత్త రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్న తరుణంలో అనుకున్న లక్ష్యాలను సీఎం కేసీఆర్ సాధించారని వివరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.


పటాన్‌చెరు టౌన్: జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న నీలం మధు

దొడ్డి కొమురయ్య భవన నిర్మాణానికి భూమిపూజ


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: మండలంలోని జూకల్ శివారులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న దొడ్డి కొమురయ్య స్మారక భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్గొండ, బీఆర్‌ఎస్‌వీ అధ్యక్షులు అంజాగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్‌యాదవ్, నాగల్‌గిద్ద మండల ఉపాధ్యక్షులు పండరి యాదవ్, కురుమ సంఘం డివిజన్ నాయకులు నవనాథ్, దత్తు, సంతోష్, సుభాష్, దశరత్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం


ఉద్యమకారులను సన్మానిస్తున్న రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే

కొండాపూర్(సంగారెడ్డి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఐబీ అతిథి గృహం వద్ద శుక్రవారం 1968–2014 తెలంగాణ స్వాతంత్య్ర ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులను బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యువత, ఉద్యోగులు, కార్మికులు ప్రజలందరూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణకు నిధులు, నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణలో నిరాశే మిగిలిందని వాపోయారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయన్నారు. బీఆర్‌ఎస్‌ను గద్దె దించే రోజు త్వరలోనే ఉందన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సుభాష్, రమేష్, సదాశివరెడ్డి, సుధాకర్‌గౌడ్, బీజేపీ నాయకులు పోచారం రాములు, వెంకటనర్సింహారెడ్డి, మందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆర్థికసాయం అందజేత

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని కానుకుంట గ్రామానికి చెందిన రాములు–లక్ష్మీల కుమార్తె వివాహానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ రూ.10వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్‌కు రాములు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

◆ ఎమ్మెల్యేకు సన్మానం

పటాన్‌చెరు టౌన్: రామచంద్రాపురం ఈఎస్‌ఐ ఆస్పత్రి డెవలప్‌మెంట్ బోర్డ్ కమిటీ సభ్యుడిగా ఇటీవల ఎన్నికైన తొంట కృష్ణకాంత్ శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు జైరాం, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి, మహేందర్‌రెడ్డి, శ్రీధర్, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ రేపు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నారాయణఖేడ్: మండలంలోని తుర్కాపల్లి తండాలో ఆదివారం శనీశ్వరుడు, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శివార్‌సండ్ తండాలోని కాళికామాత ఆలయ పీఠాధిపతి జగదీశ్వరానంద్ మహారాజ్ హాజరవుతారని తెలిపారు.

◆ విరాళం అందజేత

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అనిల్‌రెడ్డి తన తండ్రి వీరన్న జ్ఞాపకార్థం రూ.1.25లక్షల విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

◆ ఘనంగా శివాజీ హిందూ సామ్రాజ్య దినోత్సవం

సంగారెడ్డి అర్బన్: చత్రపతి శివాజీ హిందూ సామ్రాజ్య దినోత్సవం వేడుకలు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీగా పట్టాభిషేకమైన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటారు.

◆ నేడు రైతువేదికలో దశాబ్ది ఉత్సవాలు

ఝరాసంగం(జహీరాబాద్): రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు రైతువేదికలో ఉత్సవాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్ శుక్రవారం తెలిపారు. ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లోని రైతువేదికలో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల రైతులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ ముగిసిన వేసవి బాస్కెట్‌బాల్ శిక్షణ



జోగిపేట(అందోల్): సంగారెడ్డి జిల్లా యువజన క్రీడాల అధికారి ఆదేశానుసారం అందోల్‌లోని జెడ్పీహెచ్‌ఎస్ క్రీడా మైదానంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి బాస్కెట్‌బాల్ శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. శిబిరంలో ఇందులో 20 మంది బాలికలు, 50 మంది బాలురు పాల్గొన్నారు. కోచ్‌లు తరుణ్‌రాజ్, వినయ్ క్రీడాకారులకు బాస్కెట్ బాల్‌లో మెళకువలు నేర్పి నైపుణ్యత కలిగిన క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

◆ కంటివెలుగు శిబిరం ప్రారంభం

సంగారెడ్డి అర్బన్: పట్టణంలోని 13వ వార్డులోని గీతానగర్ కాలనీ కమిటీహాల్‌లో శుక్రవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మౌనిక మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు శిబిరాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ అవకాశాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో జ్యోతి, ఆప్తమెట్రిస్ట్ సంపత్, నర్స్ జ్యోతి తదితులు పాల్గొన్నారు.

◆ నట్టల మందు పంపిణీ

సంగారెడ్డి మున్సిపాలిటి: చౌటకూరు మండలంలోని సరఫ్‌పల్లిలో తెలంగాణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పశు గణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ అర్జునయ్య ఆధ్వర్యంలో గేదెలు, ఆవులకు కత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడలకు నట్టల నివారణ మందులను శుక్రవారం వేశారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ–మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగా ఇమ్మయ్య, సర్పంచ్ కారణం లక్ష్మీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

◆ తల్లి కుమారుడు అదృశ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు)

తల్లి కుమారుడు అదృశ్యమైన సంఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడలలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..బండ్లగూడలో నివాసం వుండే మున్నాకుమార్ ప్రవేట్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. గత నేల 30వతేదీ సాయంత్రం 6గంటలకు ఇంటి నుంచి బబయటకు వెళ్లాడు. అసమయంలో అతని భార్య జ్యోతి కుమారి, 3ఏళ్ల కుమారుడు జేషుకుమార్ ఇంట్లోనే ఉన్నారు. తిరిగి మున్నా కుమార్ రాత్రి 11గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చాడు. అసమయంలో అతని భార్య జ్యోతి కుమారి, కుమారుడు జేషుకుమార్ ఇంట్లో లేక పోవడంతో చూట్టూ పక్కల స్నేహితుల ఇంట్లో ఆరా తీసీన ఆచూకి లభించలేదు. దాంతో మున్నాకుమార్ పోలీసులను ఆశ్రయించాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసలు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో విద్యార్థిని..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): విద్యార్థిని అదృశ్యమైన సంఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్‌ఐజీకాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. భారతినగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌ఐజీకాలనీలో నివాసం ఉండే రేణుకావాణి డిగ్రీ ద్వితీయం సంవత్సరం చదువుతోంది. 2నెలలుగా ఒక మహిళతో పరిచయం ఏర్పడి తరుచుగా వాళ్ల ఇంటికి వెళ్లేది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు వారించారు. శుక్రవారం రేణుకావాణి తన పిన్ని నర్సమ్మకు ఫోన్ చేసి తను ఇంటి నుంచి వెళ్లిపోతున్నాని తన కోసం వెతకవద్దన్ని చెప్పింది. ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు 10 తులాల బంగారం, రూ.25లక్షల నగదు, దుస్తులు తీసుకొనివెళ్లింది. దీంతో రేణుకావాణి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.